

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా
కోనసీమ జిల్లా
తూర్పు గోదావరి జిల్లా
అల్లూరి సీతారామరాజు జిల్లా

సోమవారం,23 జూన్ 2025

8 పేజీలు


# గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

**-రూ.20.73 లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభించిన మంత్రి సుభాష్**



**ఉమ్మడిగోదావరిజిల్లాల సూర్యబ్యూరో :** పల్లెలు దేశానికి పట్టుకొమ్మలని, ప్రతి గ్రామంలో మౌలికసదుపాయాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్రకార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్అన్నారు. ఆదివారం కాజులూరు మండలం ఆర్యవటం గ్రామంలో రూ.20.73 లక్షలతో చేపట్టిన అభివృద్ధి పనులను, సీసీ రోడ్లను రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ ఆదివారం ప్రారంభించారు.15వ ఆర్థిక సంఘం నిధులు నుంచి మంజూరైన మార్కెట్ షెడ్డు నిర్మాణానికి రూ.5లక్షలు, నాలుగు సిమెంట్ రోడ్ల నిర్మాణం నిమిత్తం రూ.12.80 లక్షలు, సీసీ డ్రైన్ నిర్మాణానికి రూ.2.53లక్షలు, అండర్ గ్రౌండ్ పివిసి పైప్ డ్రైన్ నిర్మాణానికి రూ.1.2 లక్షలు మొత్తం వెరసి రూ.20.73లక్షలుతో అభివృద్ధిపనులు ప్రారంభించారు.అలాగేపంచాయతీ పారిశుధ్య నిర్వహణ కోసం స్వచ్ఛభారత్ నిధులతో సమకూర్చిన ట్రాక్టర్‌ను ప్రారంభించారు .అనంతరం జరిగిన సభలో మంత్రి సుభాష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినఏడాది కాలంలోనే అభివృద్ధి, సంక్షేమం సమ ప్రాధాన్యతగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. దశలవారీగా నిధులు వెచ్చించి అభివృద్ధి చేస్తున్నామన్నారు. గడచిన ఏడాది కాలంలో రామచంద్రపురం నియోజవర్గాన్ని రూ.125 కోట్లతో అభివృద్ధి చేశామని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, గ్రామ సర్పంచ్ సూర్యవతి, జడ్పిటిసి వెంకట సుబ్బారావు, ఎంపీటీసీ రాయుడు ఈశ్వరి, పంచాయతీ సెక్రెటరీ కుడిపూడి సూరిబాబు, కూటమి పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 23న సోమవారం కాకినాడలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ..

**- జిల్లా కలెక్టర్ షణ్మోహన్**



**కాకినాడ,మేజర్‌న్యూస్ :** ప్రజా సమస్యల పరిష్కారం నిమిత్తం ఏర్పాటు చేయబడిన ప్రజా ఫిర్యాదుల పరిష్కారవ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమం జిల్లా స్థాయిలో జూన్ 23వ తేదీన సోమవారం కాకినాడ కలెక్టరేట్ గ్రీవెన్స్‌హాలులో ఉదయం 10:00 గంటల నుంచి 01:00 గంట వరకు నిర్వహించడం జరుగుతుందని కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఆదివారం ఒకప్రకటనలో తెలిపారు. ఈకార్యక్రమానికి జిల్లా అధికారులు అందరూ విధిగా హాజరు కావాలని ఆయన ఆదేశించారు. మండలస్థాయిలో జరిగే ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్)కార్యక్రమానికి మండల స్థాయి అధికారులు అందరూ విధిగాఉదయం 9:30 గంటలకు హాజరుకావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ఆదేశించారు.అర్జీదారులు ప్రజాఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ

- తరువాయి 2లో..

## జూన్ 23 సోమవారం యధావిధిగా పిజిఆర్ఎస్

- పిజిఆర్ఎస్‌లో అందచేసిన అర్జిల పరిష్కారస్థాయి 1100 డయల్ చేసి తెలుసుకోవచ్చు
- ప్రజలు తమ అర్జీలను వెబ్‌సైట్‌లో నమోదు చేసుకునే అవకాశం
- వాట్సాప్ గవర్నెన్స్ నెంబర్ 9552300009 ద్వారా పౌర సేవలు - జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



**రాజమహేంద్రవరం,మేజర్‌న్యూస్ :** ప్రజాసమస్యలు పరిష్కారం కోసం జిల్లా, డివిజన్ మండల స్థాయిలో నిర్వహిస్తున్న పీజీఆర్ఎస్ జూన్ 23వ తేదీ సోమవారం రోజున యధావిధిగా నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఆదివారం ఒకప్రకటనలో తెలియచేసారు. ప్రజలు తమ అర్జీలను ఇవ్వడం కోసం “1100–మీకోసం కాల్ సెంటర్”కు ఫోన్ ద్వారా ఫిర్యాదు నమోదు చేయుటకు మరియు నమోదైన మీ అర్జీ యొక్క స్థితిగతులు తెలుసుకో వచ్చునని ఆమె తెలిపారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం వెబ్‌సైట్ పోర్టల్ నందు లేదా 1100 టోల్ ఫ్రీ నెంబర్ ద్వారా నమోదు చేసుకునే వెసులుబాటు రాష్ట్ర ప్రభుత్వం కల్పించడం

- తరువాయి 2లో..

## చంద్రబాబు సారధ్యంలో పార్టీ సారథులు సైనికుల్లా పనిచేయాలి

**ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పిలుపు..**





**రావులపాలెం,మేజర్‌న్యూస్ :** కొత్తపేటనియోజకవర్గం ఆత్రేయపురం, కొత్తపేట, ఆలమూరు , రావులపాలెం మండలాల బూత్ కమిటీలు, యూనిట్ కమిటీలు, క్లస్టర్, గ్రామ కమిటీలు, మండలపార్టీ కమిటీలు,అనుబంధ సంఘాలు ఎన్నిక ప్రక్రియ పార్టీ పరిశీలకుల సమక్షంలో జరిగింది. నూతనంగా ఎంపికైన వారిని ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అభినందించారు.నూతనంగా ఎంపికైనపార్టీసారథులు పార్టీ బాధ్యతలు సమర్థవంతంగా పనిచేస్తూ పార్టీని ముందుకు తీసుకెళ్లాలనిఈ సందర్భంగా ఆయన కోరారు.కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశంపార్టీ పరిశీలకులు వాసిరెడ్డి రాంబాబు, పెంకె వెంకటేష్, కొల్లాబత్తుల అప్పారావు,ఆత్రేయపురం మండలపరిశీలకులు సూదా బాబ్జి, కొత్తపేట మండల పరిశీలకులు యరగటపు బాబ్జి,ఆలమూరు మండల పరిశీలకులు చిట్టూరి శ్రీనివాస్, రావులపాలెం మండలం పరిశీలకులు మొల్లేటి శ్రీనివాస్ పాల్గొని పార్టీ నూతన సారధులను పరిచయం చేశారు.ఆత్రేయపురం మండల తెలుగుదేశం పార్టీఅధ్యక్షుడిగా కూసంపూడిరామకృష్ణంరాజు, ప్రధాన కార్యదర్శిగా గుడేల నాగేంద్ర,కొత్తపేట మండలం టీడీపీ అధ్యక్షుడుగా గనిశెట్టి వీరేష్, ప్రధాన కార్యదర్శి కడలి భీమేశ్వరరావు, ఆలమూరు మండల టిడిపి అధ్యక్షుడుగా ఈదల సత్తిబాబు, ప్రధాన కార్యదర్శిగా సలాది నాగేశ్వరరావు, రావులపాలెం మండలం టీడీపీ అధ్యక్షుడుగా కొప్పిశెట్టిప్రసాద్,ప్రధానకార్యదర్శి జక్కంపూడి బాలాజీ ఎన్నికను పరిశీలకులు ప్రకటించారు.

- తరువాయి 2లో..

## నేడు ‘ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ’ నిర్వహణ- ఆర్డీఓ శ్రీరమణి



**పెద్దాపురం,మేజర్‌న్యూస్ :** సోమవారం పెద్దాపురం ఆర్డీఓ కార్యాలయంలో ఉదయం 10 గంటల నుండి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నిర్వహణ జరుగుతుందని, ఆర్డీఓ కె. శ్రీరమణి తెలిపారు. కావున డివిజన్‌లోని 11 మండలాల పరిధిలోగలప్రజలు ఈప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థను సద్వినియోగం చేసుకోవలసినదిగా ఆర్డీవో తెలిపారు.

# రాష్ట్రస్థాయి రగ్బీ పోటీలకు క్రీడాకారుల ఎంపిక



**పిఠాపురం,మేజర్‌న్యూస్** : ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా రగ్బి అసోసియేషన్ వారిఆధ్వర్యంలో...స్థానిక పిఠాపురం ఆర్ఆర్‌బి హెచ్‌ఆర్‌లో జూనియర్ బాలబాలికల రగ్బి ఎంపికలు నిర్వహించారు. ఈ ఎంపికలకు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నల మూలల నుండి 100 మంది జూనియర్స్ బాలబాలికలు పాల్గొన్నారని, వీరిలో 12 మంది బాలురు, 12మందిబాలికలు రాష్ట్రస్థాయిరగ్బీ పోటీలకు ఎంపికయ్యారని వీరు ఈ నెల 28, 29 తేదీల్లో కర్నూలు జిల్లా కర్నూలు నగరంలో జరుగుతున్న రాష్ట్రస్థాయి రగ్బిపోటీలలో మనజిల్లా నుండిపాల్గొంటార న్నారు.ఉమ్మడితూర్పుగోదావరిజిల్లా రగ్బిఅసోసియేషన్ చైర్మన్ వియ్యపు రమణ రాజు, అసోసియేషన్ సభ్యులు ఎమ్మిడిశెట్టి నాగేంద్ర కుమార్, సోము గోవిందరాజు ఎంపికలను ప్రారంభించినట్లుకోచ్ పి.లక్ష్మణరావు తెలిపారు.ఈపోటీలకు న్యాయ నిర్ణేతలుగా సతీష్, పిడి శేషు కుమారి, కే.నాగలింగేశ్వరరావు, సురేష్, కే.చిన్నబ్బాయి,పవన్ వ్యవహరించారు. ఎంపికైన క్రీడాకారులను జిల్లా క్రీడాభివృద్ధిఅధికారి బి.శ్రీనివాస్ కుమార్, ఆంధ్రప్రదేశ్ ఒలంపిక్ అసోసియేషన్ మాజీఉపాధ్యక్షులు కే.పద్మనాభం, జిల్లారగ్బి అసోసియేషన్ అధ్యక్షులు దొరబాబు,

# సేవా కార్యక్రమాలు విస్తృతం

## పాస్టర్ ప్రభుదేవా

**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్:** మండలంలోని రుస్తుం బాధ పంచాయతీలో గల ఎక్లేసియా చర్చి ద్వారా సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేస్తామని ఆ చర్చి పాస్టర్ డాక్టర్ ప్రభుదేవా తెలిపారు. ఆదివారం విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు చదువు దూరం కాకూడదనే ఉద్దేశంతో అనేక మందికి సైకిళ్లు అందజేస్తున్నట్లు తెలిపారు. దూర ప్రాంతం స్కూలుకు వెళ్లేందుకు సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్న వారికి ప్రతి ఏటా సైకిళ్లు పంపిణీ తో పాటు వివిధ సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. 2009 సంవత్సరం నుండి చర్చి ద్వారా పేదలకు దుప్పట్లు పంపిణీ, పేద విద్యార్థులకు ఫీజులు చెల్లించటం తదితర కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, రాష్ట్రానికి, దేశానికి ఉపయోగపడాలని ప్రభుదేవా ఆకాంక్షించారు.ఈకార్యక్రమంలో చింతా జెస్సి , కూసనపూడి రమేష్, ఈద ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం సంస్థాగత ఎన్నికల సమావేశం

**నరసాపురం,మేజర్‌న్యూస్ :** పట్టణంలోని 31వ వార్డులో తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ పాలూరి నరసింహారావు (బాబ్జీ) అధ్యక్షతన పార్టీ సంస్థాగత ఎన్నికల సమావేశం ఆదివారం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు,సంస్థగత కమిటీల అబ్జర్వర్ గా ఆచంట మండల జడ్పీటీసీ ఉప్పలపాటి సురేష్ బాబు పాల్గొన్నారు. 31వ వార్డు అధ్యక్షులుగా పాలూరి విగ్నేశ్వర వరప్రసాద్, ఉపాధ్యక్షులుగా గునిశెట్టి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా సాలాపు నాగేశ్వరరావు (అబ్బు) వీరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకారుల సహకార సంఘాల సమాఖ్య చైర్మన్ కొల్లు పెద్దిరాజు, మాజీ ఏఎంసి చైర్మెన్%ు%రాష్ట్ర అగ్నికుల క్షత్రియ సాధికార కమిటీ కన్వీనర్ కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్, నరసాపురం పట్టణ అధ్యక్షులు జక్కం శ్రీమన్నారాయణ, గుణిశెట్టి సత్యన్నారాయణ, పంజా దినేష్, చిన్నిమిల్లి వెంకటేశ్వరరావు, కడియం శివరామకృష్ణ, దుర్గాప్రసాద్, కొప్పాడ నరేష్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి



**ఆలమూరు,మేజర్‌న్యూస్ :** ఆలమూరు మండలం చొప్పెల్ల 216వ నెంబర్ జాతీయ రహదారిపై ఆదివారం ఉదయం జరిగిన రోడ్డుప్రమాదంలో మహిళమృతి చెందినట్లు హైవే పోలీస్ పెట్రోలింగ్ అధికారులు వెల్లడించారు. వారు తెలిపిన వివరాలు ప్రకారం రావులపాలెం మండలం గోపాలపురం నుండి రాజమహేంద్రవరం వైపు ద్విచక్ర వాహనంపై మేక స్వామి నలుగురు కుటుంబ సభ్యులు వెళ్లి చుండగా వారు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం అదుపుతప్పి రోడ్డుపై పడిపోవడంతో మేక స్వామి భార్య మంగతాయారు (38) తీవ్ర గాయాలతో సంఘటన స్థలంలోనే మృతి చెందినట్లు వెల్లడించారు. స్వామి, జాషువాతో పాటు రెండేళ్ల మార్గాన్ని యశ్వంత్ ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్నట్లు తెలిపారు. ప్రమాదంపై మరిన్ని వివరాలు తెలియవలసి ఉంది. ఘటన స్థలానికి హైవే పెట్రోలింగ్ సిబ్బంది చేరుకుని ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేశారు. దీనిపై ఆలమూరు పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# భక్త జనంతో నిండిన వాడపల్లి క్షేత్రం





## - అన్నదాన భవన నిర్మాణానికి లక్ష విరాళం

ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ : కోనసీమ తిరుమలగా విరాజిల్లుతున్న వాడపల్లి వెంకటేశ్వరస్వామివారి క్షేత్రం ఆదివారం భక్తజనంతో నిండింది. ఏడు శనివారాల వెంకన్న దర్శనం ఏడేడు జన్మల పుణ్యఫలం అనే నానుడితో భక్తులు కోరిన కోర్కెలు తీర్చే దైవంగా విరాజిల్లుతుంది. భద్రాద్రి కొత్తగూడెంకు చెందిన భీమా శ్రీధర్, శ్రీవల్లి దంపతులు మరియు వారి కుటుంబ సభ్యులు రూ.లక్ష విరాళాన్ని అందించారు.

వీరికి ఆలయ అర్చక బృందం ఆలయ మర్యాదలతో దర్శనం చేయించి స్వామి చరిత్ర గురించి వివరించారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్య చక్రధర్ రావు స్వామివారి చిత్రపటం అందించారు. ఈ సందర్భంగా ఆలయంలో ఆలయ సిబ్బందితో భక్తులకి ఇబ్బంది తల ఎత్తకుండా జాగ్రత్తలపై సమీక్ష నిర్వహించారు.

# జూన్ 23న సోమవారం కాకినాడలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక ..

మొదటిపేజి తరువాయి

(పీజీఆర్ఎస్) కార్యక్రమానికి రాలే నప్పుడు, వారి యొక్క అర్జీలను మీకోసం డాట్ ఏపీ డాట్ జివో వి.డాట్ ఇన్‌వెబ్సైట్ నందు నమోదుచేసుకోవచ్చునని తెలిపారు. అర్జీదార్లు వారి యొక్క అర్జీలనమోదు మరియు నమోదైన అర్జీల గురించి వాటి యొక్క స్థితి దానికి సంబంధించి సమాచారం తెలుసుకోవాలి అన్నప్పుడు 1100కి నేరుగా కాల్ చేయవచ్చని కాకినాడ జిల్లా కలెక్టర్ తెలిపారు.

# జూన్ 23 సోమవారం యధావిధిగా పిజిఆర్ఎస్

మొదటిపేజి తరువాయి

జరిగిందన్నారు. నేరుగా అర్జీలు ఇవ్వలేని వారు మీ కోసం వెబ్ సైట్ లో ఆన్‌లైన్ ద్వారా మీఫిర్యాదు నమోదు చేయవచ్చు అని ఆమె తెలియ చేశారు. జిల్లా కలెక్టరేట్లో అదే విధంగా డివిజన్, మునిసిపల్, మండల కేంద్రంలో జూన్ 23 ఉదయం 10.00 నుంచి మ.1.00 వరకు ప్రజల నుంచి పీజీఆర్ఎస్ అర్జీలను స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు. ప్రత్యేక అధికారులు, జిల్లా, డివిజన్ మండల, మునిసిపల్ క్షేత్ర స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరు కావాలని స్పష్టం చేశారు. టోల్ ఫ్రీ నెంబర్ 1100 కు నేరుగా ఫోన్ చేసి తాము అందచేసిన అర్జిల స్థాయి కూడా తెలుసుకునే అవకాశం ఉందన్నారు. అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకి సత్వర పౌర సేవలను అందచేసేందుకు 9552300009 నెంబర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా వారి మొబైల్ ఫోన్లలో 9552300009 నెంబర్ సేవ్ చేసుకోవాలని కోరారు.

# చంద్రబాబు సారధ్యంలో పార్టీ సారధులు సైనికుల్లా పనిచేయాలి

మొదటిపేజి తరువాయి

సమావేశంలో క్లస్టర్ ఇంచార్జిలు ముదునూరు వెంకటరాజు, ముళ్ళపూడి భాస్కరరావు, కరటూరి నరసింహారావు, కాయల జగన్నాథం, కంఠం శెట్టి శ్రీనివాసరావు, బూసి భాస్కర్ రావు, కముజు గంగాధర్ రావు, గుత్తుల పట్టాభి రామారావు, జక్కంపూడి వెంకటస్వామి, కాసా సాగర్, మాసాబత్తుల ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# 23న గోదావరి భవన్ నందు పిజిఆర్ఎస్

అమలాపురం, మేజర్ న్యూస్ : ఈనెల 23వ తేదీ సోమ వారం స్థాని కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పిజిఆర్ఎస్) ద్వారా అర్జీదారుల వినతులను స్వీకరించడం జరుగు తుందని జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక మీకోసం (పీజీఆర్ఎస్) ద్వారా అర్జీల స్వీకరణ ప్రక్రియ చేపట్టనున్నట్టు తెలిపారు. స్థానిక కలెక్టరేట్‌లోని గోదావరి భవన్ నందు మూడు రెవెన్యూ డివిజన్ ప్రధాన కేంద్రాలలోను, 4 మునిసిపల్ ప్రధాన కార్యాలయాలలోనూ 22మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా అర్జీదారులు తమ అర్జీలను పిజిఆర్ఎస్ వెబ్సైట్ నందు నమోదు చేసుకోవచ్చుని, నమోదైన అర్జీల పరిష్కార స్థితిగతులు, సంబంధిత సమాచారం తెలుసుకునేందుకు 1100 కి నేరుగా ఫోన్ చేసి సంప్రదించవచ్చునని తెలిపారు. కావున అర్జీదారులు జిల్లా, డివిజన్, మండల నిర్దేశిత స్థాయిలలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలను ఆశ్రయించి తమ తమ సమస్యలకు తగు పరిష్కార మార్గాలు పొందాలని ఆయన ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

# మాలలపై కుట్ర పన్నుతున్న తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు



కాకినాడ,మేజర్‌న్యూస్ : ఎస్సీ వర్గీకరణ పేరుతో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డి మాల సామాజిక వర్గంపై కుట్ర చేస్తున్నారని మాల మహానాడు అండ్ రాక్స్ నేషనల్ ప్రెసిడెంట్ డాక్టర్ ఆర్‌ఎస్ రత్నాకర్ అన్నారు. ఎస్సీ వర్గీకరణ మొదలు పెట్టిన పంజాబ్ హర్యానా రాష్ట్రాల్లోనే లేని కంగారుతెలుగురాష్ట్రాల ముఖ్య మంత్రులు ఎందుకు వచ్చింది?అంటూ ప్రశ్నించారు. ప్రజాస్వామ్యంలో ఒక కులాన్ని ఒక వర్గాన్ని టార్గెట్ చేయడం సమాజ శ్రేయస్సుకు మంచిది కాదు, తెలుగుదేశం పార్టీలో మాల సామాజికవర్గానికి చెందినటువంటి ఏ ఒక్కరికి కూడా పదవులు ఇవ్వకుండా, కేవలం 10,000 మంది మాత్రమే ఉన్న మాల ఉపకులానికి మంత్రి పదవి ఇచ్చారు, ఒరిజినల్ మాల ఉన్న ఏ ఒక్క వ్యక్తికి ఏ విధమైనటువంటి పదవి ఇవ్వకపోవడం దారుణం, చంద్రబాబు లెక్క ప్రకారమే విడిపోయిన ఆంధ్రప్రదేశ్లో ఉన్నటువంటి మెజారిటీ మాలవర్గమైన 40 లక్షల మందికి తన పార్టీలో స్థానం ఎక్కడ అని ప్రశ్నిస్తా ఉన్నాను? అలాగే ఎస్సీ కమిషన్ పదవి మాదిగ సోదరులకు ఇచ్చారు

సంతోషమే, మాల ఉపాకులాలకు మాదిగ సోదరులకు ఇవ్వండి తప్పులేదు, కానీ మెజార్టీ వర్గమైనటువంటి మాలలకు మీ పార్టీలో ప్రాతినిధ్యం అవసరం లేదా అని చెప్పేసి చంద్రబాబునాయుడు నేను అడుగుతా ఉన్నాను అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఇప్పుడు జరిగిన ఎస్సీ వర్గీకరణ టెంపరరీ మాత్రమే, దీన్ని వెనక్కు తీసుకునే అంతవరకు నిరంతర పోరాటం ఎన్ని సంవత్సరాలు అయినా కొనసాగుతుందని ఈసందర్భంగా తెలియ జేస్తున్నాను అన్నారు. రాజ్యాధికారం వైపు దళితులు కన్నెత్తి చూడకుండా ఉండే కుట్రలో భాగంగా ఎస్సీ వర్గీకరణ ముసుగులో దళితుల ఐక్యతపై అన్ని రాజకీయ పార్టీలు దెబ్బతీస్తా ఉన్నాయి, ప్రతి ఒక్కరు గమనించాలని విజ్ఞప్తి, అలాగే ప్రతి సంవత్సరం జూలై 22వ తారీఖున ప్రపంచ ఎస్సీ ఎస్టీ వర్గీకరణ వ్యతిరేక దినోత్సవం, వస్ డే జరుపుకుందాం అన్నారు.ఈ కార్యక్రమంలో చిన్నం వెంకటేశ్వరరావు, నెల్లి సూరిబాబు, కనికేళ్ళ నాని బాబు, కొప్పుల ప్రేమ్ బాబు, బల్ల సత్యనారాయణ, గంట మోహన్ రావు, మారే సత్యనారాయణ, బొల్లం ప్రసాదరావు తదితరులు పాల్గొన్నారు.

# అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**- ఎస్ఐ ఎస్.రాము**



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్** : గ్రామాల్లో ఎవరైనా అపరిచితులు సంచరిస్తుంటే వెంటనే ఆత్రేయపురం పోలీస్ స్టేషన్లో తెలియజేయాలని ఎస్సై ఎస్.రాము తెలిపారు. ఆయన ఆదివారం ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడారు.

ఎవరైనా పనుల నిమిత్తం గ్రామాంతరం వెళితే ఇంట్లో ఉన్న విలువైన వస్తువులు నగదు బ్యాంకు లాకర్లలో ఉంచుకుంటే మేలన్నారు. అలాగే గ్రామ సచివాలయంలో ఉండే పోలీసులకు తెలియజేస్తే తగు ప్రయోజనం ఉంటుందన్నారు. కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వర స్వామి దర్శనానికి వేలాది మంది భక్తులు వస్తున్నారని, వచ్చే భక్తులు కూడా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. విలువైన సెల్‌ఫోన్లు, బంగారు వస్తువులు పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు. ప్రత్యేక నిఘ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇటీవల కొంతమంది గంజాయికి అలవాటు పడి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారిని గుర్తించి తగు కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు చెప్పారు. సరఫరా చేసేవారిపై కూడా తగు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. కళాశాల వద్ద ఎవరైనా ఈవిటీజింగ్‌కి పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

# ట్రాఫిక్ రూల్స్,సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం



కాకినాడ,మేజర్‌న్యూస్ : కాకినాడ టెంపుల్ స్ట్రీట్ నందు ఉన్న "జోయా లూకాస్ జ్యువెలరీ షాపింగ్ మాల్" నందు పనిచేస్తున్న వర్కర్స్‌కు,సెక్యూరిటీ సిబ్బందికి మరియు సాధారణ ప్రజలకు, ట్రాఫిక్ రూల్స్ అండ్ రెగ్యులేషన్ పైన, సైబర్ నేరాలపైన ఆదివారం అవగాహన కార్యక్రమం కాకినాడ ట్రాఫిక్-1 పోలీసులు నిర్వహించారు. ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహనలో భాగంగా మోటార్ సైకిల్స్ నడిపే ప్రతి ఒక్కరు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, మోటార్ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ గవర్నమెంట్ వారు జారీ చేసిన నంబర్ ప్లేట్లను మాత్రమే వాడాలని, రాష్ అండ్ నెగ్లిజెన్స్‌గా డ్రైవ్ చేయరాదని, మాడిఫైడ్ సైలెన్సర్లు వాడరాదని, సెల్‌ఫోన్లో మాట్లాడుతు డ్రైవింగ్ చేయొద్దని, ట్రాఫిక్ రూల్స్ తప్పని సరిగా పాటించాలని, ట్రిపుల్ రైడింగ్, బైక్ స్టంట్స్, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, షాప్‌కు వచ్చు సిబ్బంది తమ వాహనాలను మరియు షాపుకు వచ్చు వినియోగదారుల వాహనాలను సెల్లార్‌లో పార్కింగ్ ప్రదేశం నందు పెట్టుకునేలా చూడాలని, సెక్యూరిటీ సిబ్బంది ట్రాఫిక్‌నకు ఎటువంటి అంతరాయం కలగకుండా వాహనాలను పార్కింగ్‌చేయించాలని,ఎం.వి.యాక్ట్ కొత్తచట్టం ప్రకారం తప్పుచేసిన వాహన దారులకు భారీ జరిమానాలు విధించబడునని తెలియజేయడం జరిగినది. తదుపరి సైబర్ నేరలలో భాగముగా ఆన్లైన్ మోసాలు,ఫేక్‌లోన్స్ మోసాలు,ఆన్లైన్ జాబ్స్/వర్క్స్, డిజిటల్ అరెస్టు,112,1930,1972 కాల్స్ యొక్క ఉపయోగములు గురించి వివరించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం నందు ట్రాఫిక్-1 ఇన్స్పెక్టర్ ఎన్.రమేష్ మరియు ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# వంచంగిలో వైజాగ్ మెడికవర్ హాస్పిటల్ ఉచిత సేవలు

**-180 మందికి కంటి పరీక్షలు**





**రాజవొమ్మంగి,మేజర్‌న్యూస్** : మండలంలోని వంచంగి గ్రామ సచివాలయం వద్ద విశాఖపట్నం మెడికవర్ హాస్పిటల్(ఎంవిపి) డా.జి.శేషగిరి,సిహెచ్ నాగు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత మెగావైద్యశిబిరం నిర్వహించారు. మాజీ సర్పంచులు తమదాల సరస్వతి, సత్య నారాయణ ఆధ్వర్యంలో నిర్వహించిన మెడికల్ క్యాంపులో ఉచితంగా బీపీ, షుగర్, ఇసీజీ, పాప్ స్మియర్, ఐచెకప్, డాక్టర్ కాన్సెల్టేషన్ , ఉచిత మందులు అందజేశారు.180 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా కంటి సమస్యతో బాధపడుతున్న 17మందిని గుర్తించి కంటి ఆపరేషన్‌కు తీసుకు వెళ్ళినట్లు వైద్యులు తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ సర్పంచులు తమదాలసత్యనారాయణ సరస్వతి,కుంట్రు మాణిక్యం,డబ్బా రాజమోహన్,దురిపల్లి రత్నరాజు, చేవల జయబాబు, కోసూరిచిన్నబ్బాయి(పిసా చైర్మన్), గోవిందు నరసింహ మూర్తి తదితరులు పాల్గొన్నారు.మెడికవర్ హాస్పిటల్ :- డా.జి.భాగ్యరాజ్ (జనరల్ మెడిసిన్ ),డా,వై శ్రవణ్ కుమార్ (కార్డియోలజీ), అభిరామ్ (మార్కెటింగ్) నీరజ,దిగాల్,మురారి, పుష్పగిరి హాస్పిటల్ వైద్యులు ఎంఎస్ఎన్ రాజు, ప్రసాద్ తదితరులు పాల్గొని వైద్య సేవలు అందించారు.

# కడింపాడు రైతుల దశాబ్దాల కల నెరవేరింది



**- రైతుల పోరాటానికి మద్దతు ఇచ్చిన "సూర్య" దినపత్రికకు ధన్యవాదాలు**

**-తమ పంటలకు ఉచిత విద్యుత్ అందించేందుకు విద్యుత్ స్తంభాలు లైను వేయడంతో రైతుల ఆనందం**

**పెరవలి,మేజర్‌న్యూస్** : "కడింపాడు రైతుల కరెంటు కష్టాలు తీరేది ఎప్పుడు" అని 2023 వ సంవత్సరం నవంబర్ 20వ తేదీన సూర్య దినపత్రికలో వచ్చిన ఆర్టికల్ ద్వారా "కడింపాడు రైతుల ఘోష అధికారులకు పట్టదా" "ఉచిత విద్యుత్తుకు కడింపాడు రైతులు అర్హులు కాదా" అని సూర్య దినపత్రిక ద్వారా అధికారులకు ప్రజాప్రతినిధులకు తమ కరెంటు కష్టాలు తెలియజేయటానికి తమ గ్రామానికి అనేకసార్లు వచ్చి రైతులను కలిసి వారి సాధికబాదకాలు బయట ప్రపంచానికి తెలియజెప్పిన సూర్య దినపత్రిక పెరవలి మండలం విలేకరి సలాది ఉదయభాస్కరరావు కు అందుకు సహకరించిన సూర్య దినపత్రిక యాజమాన్యం వారికి కడింపాడు గ్రామ రైతుల అందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు కడింపాడు గ్రామానికి చెందిన రైతు పెరవలి మండలం లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ దేవరపు వెంకటరాయుడు, రైతు దేవరపు ఏడుకొండలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా జూన్ 21వ తేదీ శనివారం వారిరువురు మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ తమ కడింపాడు గ్రామంలో బోర్లు వేసుకుని విద్యుత్ కనెక్షన్ల కొరకు అప్లై చేసుకున్న వారందరికీ ఉచిత విద్యుత్తు కనెక్షన్లు ఇవ్వడంలో భాగంగా జూన్ 20వ తేదీన తమ పంట భూములలో విద్యుత్ స్తంభాలు వేసి విద్యుత్ లైన్లు వేస్తున్నారని తమ గ్రామ రైతుల విద్యుత్ కల నెరవేరడానికి సహకరించిన పెరవలి విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ డేవిడ్ నిచ్చల్ కు, ఏడిఈ కు, అప్పటి పెరవలి మండల తహసిల్దార్ టీ రాజరాజేశ్వరికి, సహకరించిన ఇతర విద్యుత్ సిబ్బంది, అధికారులు, అనధికారులందరికీ మా కడింపాడు రైతుల అందరి తరపున ధన్యవాదాలు తెలియజేస్తున్నాము అన్నారు.

# యోగాంధ్ర- ఆరోగ్య ఆంధ్రా



**- పాఠ్యాంశంగా యోగాను ప్రవేశపెడితే అద్భుత ఫలితాలు - చేయూత రవి**

**కాకినాడ, మేజర్ న్యూస్** : స్థానిక బాలాజీ చెరువు సమీపాన ఉన్న పి.ఆర్. ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో చేయూత సంస్థ సంయుక్తా ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్బన్ డి.ఐ. కె.వి.వి.సత్యనారాయణ పాల్గొనగా, ఇతర పాఠశాలల నుండి 200 మంది విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు. పీడీ లు పట్టాభి, బేగం ల ఆధ్వర్యంలో ఆసనాలు వేశారు. వక్తలు ప్రధానోపాధ్యాయులు ప్రేమ జ్యోతి, చేయూత వ్యవస్థాపకులు డాక్టర్ మొండి రవికుమార్ లు మాట్లాడుతూ యోగాంధ్ర కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేసిన కృషి ఫలితంగా నేడు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు రావడమే కాక గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డు కూడా కైవసం చేసుకోవడం గొప్ప విషయంగా చెప్పారు. యోగ విద్య ద్వారా కలిగే ప్రయోజనాలను గత నెల రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక శిక్షణ తరగతులను, నిర్వహించడమే కాక అవగాహన కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించడం ఆరోగ్యాంధ్రకు స్వర్ణ యుగముగా డాక్టర్ రవికుమార్ ప్రస్తావించారు. ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం సాహసోపేతమైన విషయంగా ప్రస్తావిస్తూ దీని ద్వారా రాష్ట్రానికి ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందని డాక్టర్ రవికుమార్ చెప్పారు. యోగా ను పాఠ్యాంశంగా ప్రవేశపడితే రాష్ట్ర ప్రయోజనం ఆశించిన ఫలితాలు తప్పక పొందగలమని డాక్టర్ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ బాధ్యతలు నిర్వహించడం ఆయన ఆధ్వర్యంలో ఎన్నడూ లేని విధంగా యోగాంధ్రప్రదేశ్ కు చర్యలు తీసుకోవడం శుభప్రణామంగా డాక్టర్ రవి కుమార్ అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించబడిందని, ముఖ్యంగా కాకినాడ జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఎన్నడూ జరగని విధంగా విజయవంతంగా నిర్వహించబడిందని జిల్లా యంత్రాంగాన్ని ప్రత్యేకంగా డాక్టర్ రవికుమార్అభినందించారు. చేయూత స్వచ్ఛంద సేవాసంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న పాఠశాలలోనూ యోగాసనాలు వేసే కార్యక్రమాన్ని క్రమం తప్పకుండా నిర్వహించే విధంగా ప్రణాళికలును కమిటీ సభ్యులతో సమీక్షించి త్వరలో నిర్ణయం తీసుకుంటామని రవికుమార్ ప్రకటించారు. అనంతరం ఆసనాలు వేసిన విద్యార్థులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# నవఖండ్రవాడలో పూరిగుడిసె దగ్ధం



**-కట్టు బట్టలతో మిగిలిన బాధితులు**

**పిఠాపురం, మేజర్ న్యూస్** : పిఠాపురం మండలం నవకండ్రవాడ గ్రామంలో సిద్ధాంతపు భగవాన్ దాస్‌కు చెందిన పూరి గుడిసె పూర్తిగా దగ్ధమైంది. సమాచారం అందుకున్న అగ్నిమాపక అధికారులు ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేశారు.పూరిగుడిసె పూర్తిగాదగ్ధంకావడంతో బాధితులు కట్టుబట్టలతో మిగిలారు. నూతనంగా ఇల్లు నిర్మించుకుందామని నగదు తీసుకొచ్చి దాచుకున్నామని, తమ పూరిగుడిసె దగ్ధం కావడంతో వస్తు సామాగ్రి,నగదు,బంగారంతో సహా అగ్నికి ఆహుతి అయ్యాయని భగవాన్ దాస్ భార్య నాగమణి ఆవేదన వ్యక్తం చేశారు.

# 18 మందికి సుమారు 16 లక్షల రూపాయల సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ







**కాకినాడ రూరల్, మేజర్ న్యూస్** : కాకినాడ గుడారిగుంటలో గల కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ కార్యాలయం వద్ద రూరల్ నియోజకవర్గం పరిధిలో గల 18 మందికి సుమారు 16 లక్షల రూపాయలు ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరు అయిన చెక్కులను కాకినాడ రూరల్ శాసనసభ్యులు పంతం నానాజీ చేతుల మీదుగా లబ్ధిదారులు దొడ్డ శివ పార్వతి, పబ్బినిడి ఆదిలక్ష్మి, పొన్నాడ శ్రీదేవి, సరిపల్లి జ్యోతి, కురుకూరి సాయిరాం, పెమ్మిరెడ్డి అమ్మాజీ, కొండపల్లి శివ శంకర్, ఆకన ప్రేమవతి, చెల్లె శ్రీనివాస్, పెదపూడి ఫణి, ఎల్లబోయిన భార్గవ్, వాతాడ మహేశ్వర్, వాడ్రెవు సూర్యనారాయణ, అడపా వరలక్ష్మి, కామాడి సత్యవతి, నడిపూడి నారాయణ, కోప్పన తమ్మారావు, లింగంశెట్టి కుమారి లకు అందజేశారు. ఈ సందర్భంగా పంతం నానాజీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత సంక్షేమ పథకాలు అభివృద్ధికి పెద్ద పీట వేస్తూ, గత ప్రభుత్వ పనితీరు వల్ల ఆర్థిక భారంతో ఇబ్బందులు పడుతున్నా కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా సహాయం అందిస్తుందన్నారని, ఇప్పటివరకు 1 కోటి 5 లక్షల రూపాయల విలువ చేసే చెక్కులు 95 మందికి అందించడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

# ఆందోళనకు సిద్ధమైన 'పోలవరం' నిర్వాసితులు

**– నేటినుండి కొండమొదలు సర్పంచ్ నిరాహార దీక్షలు**

**రంపచోడవరం, మేజర్ న్యూస్** : పోలవరం నిర్వాసితుల సమస్యలు అన్ని పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 24నుండి చేపడుతున్న నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఏజెన్సీ గిరిజన సంఘం నాయకులు వంజం జోగారావు, వేట్ల సత్యనారాయణఆదివారంపిలుపునిచ్చారు.పోలవరం నిర్వాసితు లందరికీ అడివి, భూమి, సంపూర్ణ పునరావాసం అందించాలని కోరుతూ నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. అలాగే 2013 భూసేకరణ చట్టం ప్రకారం నిర్వాసితుల సమస్యలన్నీ పరిష్కరించాలన్నారు. కొండమొదలు (నేల దోనెలపాడు) ఆర్అండ్ఆర్ కాలనీ ఆదివాసీ నిర్వాసితులకు ప్రభుత్వం ప్రత్యేకంగా అమలు చేయాల్సిన హామీలను నెరవేర్చాలన్నారు.ఈనేపథ్యంలో ఈనెల 23వ తేదీ నుండి రంపచోడవరం ఐటీడీఏ కార్యాలయం ఎదురుగా నిర్వాసితుల సమస్యల పరిష్కారం కోసం కొండమొదలు సర్పంచ్ వేట్ల విజయ చేపట్టనున్ననిరాహార దీక్షలకు సంఘీభావం ప్రకటించాలని వారు విజ్ఞప్తి చేశారు. గ్రామాలు ఖాళీ చేసిన 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి ఆర్అండ్ఆర్ అమలు చేయాలన్నారు. విలీన మండలాలతో సహా అన్ని ఏజెన్సీ ముంపు మండలాలకు పునరావాసం వెంటనే అందించాలని కోరారు. డి-పట్టాలు సాగు చేస్తున్న గిరిజన రైతులందరికీ నష్ట పరిహారం చెల్లించాలని కోరారు. నేషనల్ పార్క్ పేరుతో ఆదివాసి గ్రామాల్లో ఖాళీ చేయించకూడదని డిమాండ్ చేశారు. నిర్వాసితుల అనుభవంలో ఉన్న కొండపోడు భూములకు వివిఎస్ ఎస్ లకు నష్ట పరిహారం అందజేయాలన్నారు. ఏజెన్సీలో ఆదివాసీలు జీవించే హక్కులకు, నివసించే హక్కులకు భంగం వాటిల్లకూడదన్నారు. నిర్వాసితుల సమస్యల పరిష్కారం విషయంలో కొండమొదలు పెద్దలతో ప్రభుత్వం కుదుర్చుకున్న ఒప్పందాలను తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# కళాశాల ప్రిన్సిపాల్‌గా శ్రీనివాసరావు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్** : రాజవొమ్మంగి ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గా బల్లంకి శ్రీనివాసరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీనివాసరావు కాకినాడ పి ఆర్ ప్రభుత్వబాలుర జూనియర్ కళాశాల నందు కెమిస్ట్రీ లెక్చరర్ గా పనిచేసి పదోన్నతిపై ఇక్కడికి వచ్చినట్లు తెలిపారు. ఇప్పటివరకు ఇక్కడ ప్రిన్సిపాల్ గా పని చేసిన శిరీష బదిలీ పై చాగల్లు వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా నూతన ప్రిన్సిపాల్ గా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసరావు మాట్లాడుతూ కళాశాల అభివృద్ధికి కృషి చేస్తానని 2025 బి26 విద్యా సంవత్సరానికి గాను ఇంటర్ మొదటి సంవత్సరం అడ్మిషన్లు జరుగుతున్నాయని 10వ తరగతి ఉత్తీర్ణలైన విద్యార్థిని విద్యార్థులు ఈ నెల 30 లోగా నేరుగా కళాశాలకు వచ్చి ప్రవేశాలు పొందవచ్చని శ్రీనివాసరావు తెలిపారు. కళాశాల సిబ్బంది శ్రీనివాసరావును మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలియజేశారు.

# నేడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం



**పెద్దాపురంరూరల్, మేజర్‌న్యూస్** : సోమవారం ఉదయం 10:30 ని.లకు మండల పరిషత్ అధ్యక్షులు, పెంకే సత్యవతి అధ్యక్షతన మండల ప్రజా పరిషత్ సర్వసభ్య సమావేశము మండల పరిషత్ కార్యాలయము సమావేశ మందిరము నందు నిర్వహించబడునని మండల పరిషత్ అభివృద్ధి అధికారిణి డి.శ్రీలత తెలిపారు.ఈసమావేశానికి మండలంలోని ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొననున్నారని కావున వివిధ శాఖల మండల స్థాయి అధికారులు విధిగా హాజరు కావాలని ఎంపీడీవో తెలిపారు.